రామచంద్రయాదవ్‌కు 'వై ప్లస్' కేంద్ర భద్రత

ప్రజాశక్తి -పుంగనూరు

రాష్ట్ర యువ నాయకుడు బోడె రామచంద్రయాదవ్‌కు కేంద్ర ప్రభుత్వం 'వై' ప్లస్ కేటగిరి భద్రత కల్పించిందని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన రామచంద్ర యాదవ్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తూ, సేవా కార్యక్రమాలు చేపట్టడాన్ని ఓర్వలేక అధికార పార్టీ నాయకులు పోలీసులు, రెవెన్యూ అధికారుల ద్వారా ప్రతిసారి ఏదో ఒక సాకు చూపెట్టి అడ్డుకోవడం జరుగుతోంది. 2022, డిసెంబర్ 4వతేదీ వివిధ రంగాల రైతులకు జరుగుతున్న అన్యాయాలు, దోపిడీలు, సమస్యలపై సదుంలో రైతుభేరి బహిరంగసభ నిర్వహించకుండా పోలీసులు వివిధ కారణాలు చూపుతూ అడ్డుకున్నారు. పుంగనూరులో ఆర్సీవై మెగా జాబ్ మేళా ద్వారా 10 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పోలీసులు అడ్డుకోవడం, రైతుభేరిని అడ్డుకోవడం అలాంటి అనేక సంఘటనలు జరిగాయి. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేయకుండా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారని, ప్రజలు, రైతుల సమస్యలపై నిలదీస్తే పోలీసుల ద్వారా అడ్డుకుంటున్నారు అని ఆరోపించారు. వీటిపై మాట్లాడినందుకు తన ఇంటిపై మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు, వైసిపి రౌడీలు, గూండాలు300 మంది దాడికి పాల్పడి తన కుటుంబం పై హత్యాయత్నానికి పాల్పడిన ఘటనను ఈనెల11వ తేదీ న్యూఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కలిసి తెలియజేశారు. అమిత్ షా పుంగనూరులో దౌర్జన్యాలు, ఇంటి దాడి, హత్యాయత్నంపై తన వద్ద సమాచారం ఉందని త్వరలోనే కేంద్ర బలగాలతో రక్షణ కల్పిస్తానని భరోసా ఇచ్చిన 10 రోజుల్లోనే హోంశాఖ ద్వారా వై ప్లస్ కేటగిరి భద్రత మంజూరు చేసి పంపారు. ఈ సందర్భంగా అమిత్ షా కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. దేశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు వై ప్లస్ భద్రత కల్పిస్తుంది. కేంద్ర సాయుధ పోలీసులు, కమాండోలతో ఇంటి వద్ద స్కానింగ్ భద్రత, దేశంలో ఎక్కడ పర్యటించినా రామచంద్ర యాదవ్ కు రక్షణలో 24 గంటలు భద్రతా విధులు నిర్వహిస్తారు. నరసాపురం ఎంపీ రఘురామ కష్ణంరాజుకు సుప్రీంకోర్టు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం వై ప్లస్ కేటగిరి భద్రత కల్పించగా యువ నాయకుడు రామచంద్ర యాదవ్ కు మాత్రం కేంద్ర ప్రభుత్వం దేశంలోనే అరుదైన వై ప్లస్ భద్రత కల్పించడం గమనార్హం. న్యూఢిల్లీ నుంచి వై ప్లస్ కేటగిరీకి చెందిన భద్రత సాయుధ పోలీసులు పుంగనూరుకు చేరుకున్నారు. వై ప్లస్ భద్రతలో 12 మంది విధులు నిర్వర్తిస్తుంటారు.

ఢిల్లీ నుంచి పుంగనూరుకు చేరుకున్న భద్రత సిబ్బంది

'ఆవులపల్లి' రిజర్వాయర్‌కు భూసేకరణ వేగవంతం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - పుంగనూరు / చిత్తూరు అర్బన్

ఆవులపల్లి రిజర్వాయర్‌కు సంబంధించి భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా పుంగనూరు మండలం రాగానిపల్లి, గూడూరు పల్లి హౌసింగ్ లేఅవుట్‌కు అదనంగా అవసరమైన భూ సేకరణకు సంబంధించిన అంశాలను అడవిపల్లి, నేతి గుట్లపల్లి సంబంధించిన ఇరిగేషన్, రెవిన్యూ, సర్వే శాఖలకు సంబంధించిన అధికారులతో పుంగనూరు తహశీల్దార్ కార్యాలయంలో శనివారం రివ్యూ నిర్వహించారు., పుంగనూరు మండలం తిమ్మి కష్ణాపురం రైతు హేమాని దేశీయ ఆవుల ఫారం ను చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డెప్ప తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమల మండలంలో రూ.672 కోట్ల అంచనా వ్యయంతో 3.5 టి.యం.సి నీటి నిల్వ సామర్థ్యం తో నిర్మించే ఆవులపల్లి రిజర్వాయర్ కు సంబంధించి భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని, అలాగే పుంగనూరు మండలం నేతి గుట్లపల్లి రిజర్వాయర్ కు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పుంగనూరులో రాగానిపల్లి, గూడూరుపల్లి జగనన్న హౌసింగ్ లేఅవుట్ లకు అదనంగా ఒక్కొక్క లేఅవుట్ కు 10 ఎకరాలు కేటాయించే అంశమునకు సంబంధించి హౌసింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం పుంగనూరు మండలం తిమ్మి కష్ణాపురం లో పశు సంవర్ధక శాఖ ద్వారా రూ.15 లక్షల రాయితీ తో ఏర్పాటైన దేశీయ ఆవుల ఫాం ను పరిశీలించారు. దేశీయ ఆవుల ఉత్పత్తులైన నెయ్యి, పాలు, పేడ, పిడకలను ప్రోత్సహించే దిశగా పశు సంవర్ధక శాఖ అధికారులు కషి చేయాలని సూచించారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో పలమనేరు ఆర్డిఓ శివయ్య, పుంగనూరు మునిసిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఇరిగేషన్ డిఈలు ప్రసన్న, గణానాయక్, పుంగనూరు తహశీల్దార్ సీతారాం పాల్గొన్నారు.

మీడియాను అనుమతించని కలెక్టర్

చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణ పుంగనూరు మండలం పర్యటన సందర్భంగా మీడియాకి అనుమతి లేదు, తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల రివ్యూ సమావేశంలో కూడా సమాచారము ఇవ్వలేదు సమాచార శాఖ పంపిన ఫోటోలు ,సమాచారం మాత్రమే వార్త రూపంలో ఇవ్వవలసి వస్తోంది.

అర్జీలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలి

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1972 పనులు గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా మంజూరు అయ్యాయని, ఇందుకోసం 61 కోట్లతో అంచనాలు తయారు చేయడం జరిగిందని,ఇప్పటి వరకు ఏడు కోట్ల విలువైన పనులను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రజా ప్రతినిధులు ఏ గ్రామాలు అయితే 100శాతం పర్యటనలు పూర్తి చేస్తారో ఆ గ్రామంలో వారు గుర్తించిన పనులకు సంబంధించి పనులను వెంటనే అప్లోడ్ చేయాలని అన్నారు. ఆ విధంగా అప్లోడ్ చేసిన పనులకు అనుమతులు వచ్చిన వెంటనే అంచనాలను తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్సీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగజ్యోతి, పంచాయతీరాజ్ ఈ ఈ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

భూరీసర్వేలో ప్రతి రైతుకూ న్యాయం జరగాలి : ఆర్డీవో

ప్రజాశక్తి -యాదమరి

వైయస్సార్ జగనన్న భూ రీ సర్వేలో ప్రతి రైతుకూ న్యాయం జరగాలని చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ రేణుక సర్వే సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండలంలోని బుదిరెడ్డిపల్లి మజర కొత్తపల్లిలో చేపడుతున్న రీ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాసిల్దార్ వై చిట్టి బాబును సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో రేణుక సర్వే చేపడుతున్న సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. వాళ్ళు ఎలా సర్వే చేస్తున్నారని వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ రెవెన్యూ భూముల స్వచీకరణ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీసర్వే పనులు శాస్త్రీయంగా ప్రణాళిక బద్ధంగా పారదర్శకంగా సర్వే చేపట్టాలని సిబ్బందికి సూచించారు. మండల సర్వేయర్ చిరంజీవి, కమ్యూనిటీ సర్వేయర్ ప్రేమ్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

స్థానిక గంగనపల్లి క్యాంఫర్డ్ పాఠశాల 8వ తరగతి విద్యార్థి తిజిల్‌కుమార్ జమ్మూకాశ్మీర్‌లో జగరిన 23వ జాతీయ కరాటే ఛాంపియన్ షిఫ్ పోటీల్లో పాల్గొని ద్వితీయబహుమతి వెండిపతకం గెలవడంతో పాటు దక్షిణఆసియా అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల అధినేత సిఆర్ మహేష్ విద్యార్థిని అభినందించారు. ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. విద్యార్థులందరూ చదువుతో పాటు ఆటల పోటీల్లోనూ చక్కగా రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మేదిని దీక్ష, ప్రాధానోపాధ్యాయురాలు సీతాశేఖర్ పాల్గొన్నారు.

కామర్స్ ఫెస్ట్ 2023 ఛాంపియన్ 'ఆర్‌కె విద్యాలయ'

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

కామర్స్ విద్యార్థులను ప్రోత్సహింస్తూ తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రముఖ వేలూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి యూనివర్శిటిలో శనివారం నిర్వహించిన కామర్స్ ఫెస్ట్ 2923లో ఓవరాల్ చాంపియన్‌గా చిత్తూరు నగరానికి చెందిన రుక్మిణి క్రిష్ణస్వామి విద్యాలయ జూనియర్ కాలేజి కైవసం చేసుకుంది. కళాశాల కరస్పాండెంట్ బద్రినారాయణ మాట్లాడుతూ శనివారం నిర్వహించిన పోటీల్లో వేలూరుతో పాటు చిత్తూరు పరిసర ప్రాంతాలతో పాటు 33 కళాశాలలు పాల్గొన్నాయి. అందులో కామర్స్ విషయాలపై నిర్వహించిన క్విజ్ డిబేట్, బిజినెస్ ప్లాన్ కేస్‌స్టడీ, నృత్యపోటీలు వంటి 16 రకాల పోటీలు నిర్వహించారని, అందులో 10 విభాగాలలో ప్రతిభ చూపి ఓవరాల్ ఛాంఫియన్‌ను 2017,

2018, 2019, 2022లలో వరుసగా నాలుగు సార్లు గెలిచుకున్నారని తెలిపారు. కళాశాల ప్రన్సిపాల్ రమేష్‌బాబు మాట్లాడుతూ తమ కళాశాలలో కామర్స్ విబాగంలో 2022 మార్చి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి, ద్వితీయ, ర్యాంకులు ఇంటర్‌లో సాధించారని తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ అభినందించారు.

శ్రీ బాలాజి స్టీల్స్ అధినేతకు అవార్డు

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్

గత 40 సంవత్సరాలుగా చిత్తూరు టౌన్ ప్రకాశం హైరోడ్ నందలి శ్రీ బాలాజీ స్టీల్స్ ఇన్ సిమెంట్ అధినేత ఎల్ రాజరత్నం నాయుడు భారతి సిమెంట్స్ రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానం పొందిన సందర్భంగా భారతి సిమెంట్ డిస్ట్రిబ్యూటర్ వంశీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు, వినియోగదారులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతి సిమెంట్స్ డీలర్ ఆర్ఎస్ హరి ప్రసాద్ రెడ్డి, భారతి సిమెంట్స్ సేల్స్ మేనేజర్ ఎం బాలకష్ణ, భారతి సిమెంట్ డీలర్లు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ప్రజా సమస్యలపై దశలవారి పోరాటం :సిపిఎం

ప్రజాశక్తి - పలమనేరు

ప్రజా సమస్యలపై దశలవారీ పోరాటాలకు సిపిఎం శ్రేణులు సిద్ధం కావాలని రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, జిల్లా కార్యదర్శి వాడా గంగరాజు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ విధానాలపై రెండు రోజులు పాటు పలమనేరు వాసవి కళ్యాణ మండపంలో సిపిఎం జిల్లా కార్యకర్తలకు శిక్షణ తరగతులు జరిగాయి. బిజెపికి వ్యతిరేకంగా ప్రజతిపక్షాలన్నీ ఏకమవుతున్నాయని, ఇది వుభపరిణామమని అన్నారు. బిజెపిని ఓడించడమే ప్రజలు, ప్రతిపక్షాల ముందున్న కర్తవ్యమన్నారు. దేశాన్ని, ప్రజలను, రాజ్యాంగాన్ని ప్రజల బతుకుదెరువును కాపాడాలంటే బిజెపిని గద్దె దించాలన్నారు.బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్, ఆప్, వామపక్షాలు వేర్వేరు మార్గాల్లో సొంతంగా పోరాటాలు కొనసాగిస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికలు పారదర్శకంగా జరిగితే బిజెపి ఓడిపోతుందన్నారు. దేశ పరిస్థితుల్లో మార్పు రావాలంటే బిజెపిని ఓడించడమే ముందున్న కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్రన్, ఓబులరాజు, భువనేశ్వరి, చిరంజీవమ్మ, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఎన్‌జీవో సంఘాన్ని విమర్శిస్తే ఊరుకోం

జిల్లా అధ్యక్షులు రాఘవులు

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్

ఎపిఎన్‌జీవో సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం అహర్నిశలు పని చేస్తున్నారని, అయితే ఎన్‌జీవో సంఘం నాయకులను ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ విమర్శించడం సరైనదికాదన్నారు. ఉద్యోగుల సమస్యలపై చర్చలు జరపకపోగా నేరుగా గవర్నరును కలిసి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకత్వం సిగ్గుమాలిన చర్యలకు పూనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి చర్యలను ఎన్‌జీవో సంఘం తీవ్రంగా ఖడిస్తున్నట్లు పేర్కొన్నారు. పేరు కోసం అనసరమైన విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేసేలా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రవర్తన ఉటోందని, పద్ధతిని మార్చుకోకుంటే రానున్న రోజుల్లో ఉద్యోగుల

ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్‌జీవో హోంలో ఎన్‌జీవో సంఘం నాయకులు రఘు, మురళీమోహన్, రమేష్ , బాలసుబ్రమణ్యం, మహేష్, భానుప్రకాష్, ప్రసాద్, గురునాదం పాల్గొన్నారు.

ఉటీని తలపిస్తున్న మంచు

గంగాధరనెల్లూరు: మండలంలో శనివారం ఉదయం తూగుండ్రం గ్రామంలో మంచు ఊటీని తలపించేలా కనిపించింది. ఉదయం 8:30 గంటలైనా మంచు ఎక్కువగా కురవడం వల్ల వాహనాల రాకపోకలు ఇబ్బందికరంగా మారాయి. ప్రజలు బయటకు రావడానికి కూడా ఇబ్బంది పడ్డారు. అయినా ప్రజలకు వాతావరణం ఆహ్లాదకరంగా అనిపించింది.

అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన ట్రైని కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్

అంగన్వాడి కేంద్రాలను శిక్షణ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ శుక్ర, శనివారాల్లో స్త్రీ శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి పీడీ నాగశైలజతో కలిసి చిత్తూరు, తవణంపల్లి మండలాల్లో పరిశీలించారు. ఈ శాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలను వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ నగర్ లోని మిని అంగన్వాడీ కేంద్రంను, పి కొత్తూరు అంగన్వాడి కేంద్ర పరిధిలోని ఎస్టీ కాలని, తవణంపల్లి మండలం కె. గొల్లపల్లి అంగన్వాడి కేంద్రాలను, చిత్తూరు పట్టణం లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ఓల్డ్ ఏజ్ హోమ్, శిశు విహార్ కేంద్రాలను పరిశీలించారు. పి కొత్తూరు ఎస్టీ కాలనీలోని గర్భవతులకు వైయస్సార్ సంపూర్ణ కిట్టును అందజేశారు, గర్భం ధరించిన మహిళలకు రక్తహీనత లోపం లేకుండా వారికి మంచి ఆహారాన్ని అందించాలని, అవసరమైన మందులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు, అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ని నిర్మల, ఈవో ధన, సిడిపిఓలు పాల్గొన్నారు.

దర్గాకు నూతన కమిటీ అధ్యక్షులుగా కరీముల్లా

ప్రజాశక్తి -పుంగనూరు

పుంగనూరు నూర్ షావలి బాబా దర్గా కమిటీ అధ్యక్షుడిగా ఎస్.కె కరీముల్లా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శనివారం వారు ప్రకటనలో తెలిపారు. సున్ని అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో నూర్ షా వలి బాబా దర్గా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది .అనంతరం దర్గా కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎస్ కె కరీముల్లా మాట్లాడుతూ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి సహాయ సహకారలతో దర్గా ను అభివద్ధి చేస్తున్నట్లు చెప్పారు . ఉరుసు తేదీ ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్ణయిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సున్ని అంజుమన్ కమిటీ కార్యదర్శి అయూబ్ ఖాన్, సయ్యద్ మస్తాన్, పి జియాద్దీన్, ఎస్ జాబీర్, వి. సాధిక్, ఎస్ నూర్, ఎస్ ఇమ్రాన్, వాయల్పాడు సయ్యద్ బాషా, ఎస్ బావజాన్, కే ఎం ఆజగర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల కట్టడికి కృషి

చిత్తూరు అర్బన్: బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, బాల్య వివాహాల కట్టడికి స్వయం సహాయక సంఘాలు కృషి చేయాలని జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాల కట్టడికి మరింత కఠిన చర్యలు చేపట్టిందని ఇందుకోసం ప్రత్యేక చట్టాలను అమలులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు . ఈ వివాహాల వల్ల శారీరకంగా మానసికంగా చోటు చేసుకునే అనర్థాల గురించి, బాల్య వివాహ నిరోధక, ఫోక్సో చట్టాల ప్రకారం విధించే శిక్షలపై ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ తాజా ఉత్తర్వుల ప్రకారం మైనర్ బాలికను వివాహం చేసుకున్న వరుడుకి రెండేళ్లు జైలు శిక్ష తో పాటు లక్ష రూపాయలు జరిమాన విధించడం జరుగుతుందని, పదహారేళ్లలోపు బాలిక వివాహం చేసుకొని సంసారం చేస్తే 20 ఏళ్లకు పైగా కఠిన కారాగార శిక్ష తో పాటు, ప్రోత్సహించిన తల్లిదండ్రులు బంధువుల పైన కూడా కేసు లు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే సమీపంలోని డి ఆర్ డి ఏ, శిశు సంక్షేమ శాఖ అధికారుల కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణ లో స్వయం సహాయ సంఘాల కీలకపాత్ర వహించాలని తెలిపారు.

పన్ను బకాయిదారులపై చర్యలు తీసుకోండి : కమిషనర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

నగరపాలక సంస్థకు అధిక మొత్తంలో ఆస్తి పన్ను చెల్లించాల్సిన బకాయిదారులపై సత్వరం చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ డా. జె అరుణ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక కార్యాలయంలో పన్నుల వసూళ్లపై సహాయ కమిషనర్ గోవర్థన్, ఆర్ఐలు, వార్డు అడ్మిన్ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... అన్ని వార్డుల పరిధిలో ఆస్తిపన్ను వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. ప్రధానంగా పాత బకాయిలు పూర్తి స్థాయిలో వసూలు చేయాలని, అధిక మొత్తంలో ఆస్తిపన్ను బకాయి పడ్డ వారి ఆస్తులకు సంబంధించి సత్వరం నోటీసులు జారీ చేయాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయిలో పన్నులు వసులు చేపట్టాలని, ఇందుకోసం ఆర్ఐలు, అడ్మిన్ కార్యదర్శులు రోజువారి, వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్థన్ పాల్గొన్నారు.

నిరంతరాయంగా హౌసింగ్ పనులు

జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్ల నిర్మాణాల పనులు నిరంతరాయంగా జరగాలని, మార్చి 15 కల్లా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కమిషనర్ నగరపాలక సంస్థ పరిధిలోని తేనెబండ హౌసింగ్ లేఔట్ సందర్శించారు. ఇల్లు నిర్మిస్తున్న లబ్ధిదారులతో మాట్లాడారు. మార్చిలో సామూహిక గహప్రవేశాలు చేపట్టాల్సి ఉన్నందున ఇళ్ల నిర్మాణాలను వేగంగా చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. పలువురు లబ్ధిదారుల కోరిక మేరకు ఇళ్ల నిర్మాణాల కోసం మేస్త్రీలను కేటాయించారు. ఇళ్లు పూర్తి చేసేంతవరకు మేస్త్రీలు అందుబాటులో ఉండాలని కోరారు. లబ్ధిదారులు, మేస్త్రీలను రోజూ సమన్వయం చేసుకొని నిర్దేశించిన లక్ష్యం లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని హౌసింగ్, వార్డు అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు.

భవిష్యత్‌లోనూ వర్చువల్‌గానే ప్రజాభిప్రాయసేకరణ

ఎపిఈఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మూడు రోజులపాటు ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి అధ్యక్షతన సభ్యులు పి. రాజగోపాల్ రెడ్డి, ఠాకూర్ రాంసింగ్ లతో కలిసి నిర్వహించిన బహిరంగ ప్రజాభిప్రాయసేకరణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గహ, రాజకీయ, వ్యవసాయ, పారిశ్రామిక, వివిధ వర్గాలకు చెందిన వినియోగదారులుగాని, వారి ప్రతినిధులుగాని ఈ మూడు రోజులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సర్కిల్, డివిజన్ కార్యాలయాలతో పాటు వ్యక్తిగతంగా 71 మంది(శనివారం ఒక్కరోజే 39 మంది) ప్రజాభిప్రాయసేకరణకు వర్చువల్ గా హాజరై పలు అంశాలపై సూచనలను, అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియచేసారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నవారిలో కొంతమంది ఈ కార్యక్రమం భౌతికంగా నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75 కేంద్రాల నుంచి వర్చువల్ గా నిర్వహించడం వలన మారుమూల గ్రామాల నుంచి సైతం వ్యయప్రయాసలు లేకుండా ఎక్కువమంది తమ సమీప సర్కిల్, డివిజన్ కార్యాలయాల నుంచి పాల్గొని వారి అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి అవకాశం

ఏర్పడిందన్నారు. అంతేకాకుండా సాంకేతిక సదుపాయం కలిగిన వినియోగదారులు వారి నివాసాలు / కార్యాలయాల నుంచే ప్రత్యక్షంగా మాట్లాడే సౌకర్యం కల్పించామన్నారు. వర్చువల్ విధానం ద్వారా నిర్వహించడం వలన ప్రతిఒక్కరు ప్రపంచ నలుమూలల నుంచి వీక్షించే అవకాశం ఉండడం వలన భవిష్యత్తులో కూడా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలోనే నిర్వహిస్తామని స్పష్టం చేసారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలపై మూడు విద్యుత్ పంపిణి సంస్థలకు చెందిన సిఎండిలు ప్రతి అభ్యంతరదారునికి వివరంగా సమాధానమిచ్చారని తెలిపారు. ఈ మూడు రోజులు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో చాలా మంది కమిషన్ పరిధిలో ఉన్న అంశాలను, లేని అంశాలను కూడా ప్రస్తావించారని, కమిషన్ పరిధిలో లేని వాటిని సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోమని సూచిస్తామని, కమిషన్ పరిధిలో ఉన్నవాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.

నాగరాజన్‌కు అంబేద్కర్ గ్లోబల్ పీస్ అవార్డు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నగరి మండలంలోని సత్రవాడకు చెందిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఎంవీ నాగరాజన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గ్లోబల్ పీస్ అవార్డు అందుకున్నారు. ఇటీవల దేశ ఆర్థిక రాజధాని ముంబాయి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పదో వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును అందుకున్నట్లు నాగరాజన్ తెలిపారు. ఈ అవార్డుతో రాజ్యాంగంలోని పౌరహక్కులను ప్రజల్లోకి మరింత విస్తతంగా తీసుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు.

ఐఎన్‌టీఎస్‌వో ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య హవా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఐఎన్‌టీఎస్‌వో పరీక్షల్లో పుత్తూరు శ్రీచైతన్య విద్యార్థులు 127 మంది లెవెల్-2 కి అర్హత సాధించారు. శనివారం ఎంపికైన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవికిరణ్ మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ.. ఇదే పట్టుదల, కృషితో విద్యార్థులు ముందడుగు వేయాలని సూచించారు. అన్ని రంగాల్లోనూ విద్యార్థులు రాణించాలన్నారు. ప్రధానంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. ఏజీఎం డాక్టర్ శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ శరవణ మాట్లాడుతూ విద్యార్థులందరూ లెవెల్-2 లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కో-ఆర్డినేటర్ బాలాజీ, డీన్ తిరు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువగళం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గుడిపల్లి: యువగళం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గుడిపల్లి మండల టీడీపీ అధ్యక్షులు టి.ఎం.బాబునాయుడు కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన నారా లోకేష్ ఆధ్వర్యంలో యువగళం పేరుతో పాదయాత్ర ప్రారంభిస్తున్నారని..గుడిపల్లి మండలంలో ఆదివారం 10 గంటలకు స్థానిక రాళ్ల గంగమాంబ దేవస్థాన ఆలయ ప్రాంగణంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సంఘాలు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పాదయాత్రను జయప్రదం చేయడానికి చర్చించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-రొంపిచెర్ల : రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కషితో మంజూరైన నిధులతో తమ పంచాయతీకి తాగునీటి శుద్ధి చేసే వాటర్ ప్లాంట్ మంజూరైందని.. రొంపిచెర్ల-1 సర్పంచ్ ఇబ్రహీంఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా రొంపిచెర్ల-1 సచివాలయం వద్ద స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఈవో నాగరాజ, ఎంపిటీసీ సిరాజున్నిసా, కో ఆప్షన్ మెంబెర్ ఖాదర్ బాషా, వైస్ ప్రెసిడెంట్ మహాలక్ష్మి, సచివాలయ కన్వీనర్ మహబూబ్ బాషా, వార్డ్ మెంబర్స్ మహబూబ్ బాషా, లక్ష్మయ్య, నాయకులు కరీముల్లా, శ్రీపతి వెంకటరమణ, మల్లికార్జునరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు పలమనేరు పరిరక్షణ సమితి వార్షికోత్సవం

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పరిరక్షణ సమితి ఆరో వార్షికోత్సవాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు పలమనేరు ఎన్జీవో హోం మిద్దిపైన పీపీఎస్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు సుబ్రహ్మణ్యంపిళ్లై, కార్యదర్శి నరసింహులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వారికి సేవా పురస్కారాలు-2023 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తప్పక హాజరుకావాలని కోరారు.

సచివాలయాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలంలోని మండల పరిషత్తు కార్యాలయంతోపాటు పలు పంచాయతీల్లోని సచివాలయాలను ఫ్లయింగ్ స్క్వాడ్ పరిశీలించింది. సచివాలయాలల్లో సిబ్బంది సమయపాలన , జాబ్ చార్ట్, విధుల నిర్వహణపై పరిశీలించారు. ఎంపీడీవో సుధాకర్‌రావుతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం మండల కేంద్రంలోని బంగారుపాళ్యం-1, బంగారుపాళ్యం-2 సచివాలయాలకు నూతన భవనాలను ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బంగారుపాళ్యం సచివాలయ భవనాలను రూ.90 లక్షలతో నిర్మించినట్లు పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. శనివారం మండలంలోని తిమోజిపల్లి సచివాలయంలోని గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని.. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాలన్న ఉద్దేశంతోనే సంక్షేమ ఫలాలను కొనసాగిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జడ్పీటీసీ సోమశేఖర్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్ తహశీల్దారు బెన్‌రాజ్, ఎంఈవో నాగేశ్వరరావు, ఏఈలు శ్రీధర్, గుణశేఖర్‌రెడ్డి, ఎంపీఎం కిరణ్, ఏపీవో మీరాకుమారి, వ్యవసాయ అధికారి పద్మజ, పంచాయతీ కార్యదర్శి నూర్‌అహ్మద్, ఎంపీటీసీ హేమచంద్ర, నాయకులు ప్రకాష్‌రెడ్డి, చంద్రారెడ్డి, దొరస్వామి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేయడం నేరం

ప్రజాశక్తి-రొంపిచెర్ల: బాల్యవివాహాలను నిర్మూలించాలని మండల ఆరోగ్య వైద్యాధికారి రాజేశ్వరి అన్నారు. ఆమె శనివారం రొంపిచెర్ల గ్రామ సచివాలయంలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చేసుకోవడంతో తల్లీబిడ్డకు ప్రాణాలకు ప్రమాదం ఉంటుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతలకు వివాహం చేయాలన్నారు. అలాగే గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేసుకోవాలని.. కాన్పులు సైతం చేసుకుంటే ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలన్నారు. 104 వాహనం ద్వారా గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్నామని.. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పంకాజాక్షి, ఎంఎల్ హెచ్‌పీ గీతశ్రీ, ఆరోగ్య కార్యదర్శి వెంకటేశ్వరి, ఆశ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

పంట నమోదు కార్యక్రమం పరిశీలన

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మండలంలోని పలమనేరు, మొరం రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయాధికారి మురళీకష్ణ శనివారం తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది పనితీరు సమీక్షించారు. పంట నమోదు ఏవిధంగా జరుగుతుందని రైతు భరోసా సిబ్బందిని సమీక్షించి దోసకాయ పొలంలో పంట నమోదును వీక్షించారు. మొరం గ్రామంలో ప్రకతి వ్యవసాయం చేస్తున్న రైతు రామకష్ణ పొలాన్ని సందర్శించారు. తదుపరి పలమనేరు డివిజన్ స్థాయి మండల వ్యవసాయ అధికారులతో సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏడీఏ అన్నపూర్ణాదేవి, ఏవోలు సంధ్య, గీతాకుమారి, అమతవల్లి, మునికష్ణ, రాజ్యలక్ష్మి, నాగరాజు, అమత, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

సింగపూర్ ఇండ్లులో జల్లికట్టు ఉత్సవం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు పంచాయతీ వేణుగోపాలపురం(సింగపూర్ ఇండ్లు) గ్రామంలో శనివారం జల్లికట్టు నిర్వహించారు. ఆ వీధిలో గ్రామపెద్దలు అల్లును ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న పశువులతో పాటు చుట్టుపక్కల పంచాయతీలలోని గ్రామాల నుంచి ఎద్దులు ఆ గ్రామానికి చేరుకున్నాయి. ముందుగా నిర్దేశించిన సమయంలో జల్లికట్టును ప్రారంభించారు. ఆ పశువుల కొమ్ములకు కట్టిన పట్టీల (బహుమతులు)ను చేజిక్కించుకునేందుకు యువకులు పోటీపడ్డారు. జనం పైకి వస్తున్న ఎద్దులను కొన్నింటిని యువకులు నిలువరించి బహుమతులను చేజిక్కించుకొని ఆనందంతో కేరింతలు కొట్టారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జల్లికట్టు నిర్వహించామని గ్రామస్థులు చెబుతున్నారు.

నిరుపేదలకు సిమెంట్ బస్తాల పంపిణీ

ప్రజాశక్తి-నగరి: బీరకుప్పం గ్రామంలో శనివారం పేదరికంతో పూత పని చేయకుండా నిలిచి పోయిన 25 నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి 'రోజా చారిటబుల్ ట్రస్ట్ ' ' ఆధ్వర్యంలో 850 సిమెంట్ బస్తాలను శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. అక్కడే గ్రామసభ నిర్వహించి ప్రజల సమస్యలను వినతి పత్రం ద్వారా స్వీకరించి పలు సమస్యలకు వెంటనే పరిష్కారం చూపారు. కార్యక్రమంలో నగరి మండలం ఎంపీపీ.భార్గవి భాస్కర్, వైస్ ఎంపీపీలు కన్నెప్పన్, వెంకటలక్ష్మి, సర్పంచ్ సెల్వి, ఎంపీటీసీ తులసి, ఆర్బీకే ఛైర్మన్ బుజ్జిరెడ్డి వైసీపీ నాయకులు.ఏలుమలైరెడ్డి, చంద్రా రెడ్డి, రామచంద్రన్, హెంద్రి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మెప్మా డిపార్ట్మెంట్, హౌసింగ్ అధికారులతో శనివారం పలమనేరు పురపాలక కార్యాలయంలో వైయస్సార్ జగనన్న కాలనీలపై సమీక్షా సమావేశం జరిగింది. కమిషనర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ గృహనిర్మాణాలు వెంటనే పూర్తి చేయించాలని.. ఉగాది నాటికి గృహ ప్రవేశాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్స్, హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ప్రజాశక్తి- పెద్దపంజాణి: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ అభివద్ధి చేస్తున్నామని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. శనివారం మండలం అప్పినపల్లి పంచాయతీ సచివాలయ పరిధిలోని అప్పినపల్లి, కుంబార్లాపల్లి గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలకు సంబంధించిన 543 ఇళ్లకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివద్ధి గురించి వివరించారు. కుటుంబాల వారీగా లబ్ధి చేకూరిన పుస్తకాలను ఇంటింటికి వెళ్లి అందించారు. ఎన్నో సంవత్సరాలు కలగా ఉన్న బైరెడ్డిపల్లి- పుంగనూరు రహదారి నిర్మాణం జరుగుతున్నందుకు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, జడ్పీటీసీ సుష్మా కీర్తి, మండల కన్వీనర్ బాగా రెడ్డి మార్కెటింగ్ ఛైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, మాజీ మార్కెటింగ్ ఛైర్మన్ ప్రహల్లాద, సింగిల్ విండో ఛైర్మన్ శంకరప్ప, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు, హరినాథ్, సర్పంచ్ సుజాత ధనుంజయ, ఏఎంసీ డైరెక్టర్లు సురేష్ శ్రీనివాసులు తమ్మిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలను ఆదర్శంగా నిర్మించాలి

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: జగనన్న కాలనీల్లో అన్ని సౌకర్యాలతో ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకోవాలని.. పనులు త్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం జగనన్న కాలనీలను ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కష్ణయ్య, హౌసింగ్ ఏఈ శ్రీధర్ , వర్క్‌ఇన్‌స్పెక్టర్ మాధవ, ఇంజినీరింగ్ అసిస్టెంట్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: కోగిలేరు గ్రామ పంచాయతీ పరిధిలోని బసవరాజు కండ్రిగ, కోగిలేరు, పొట్టగానిపల్లె, చీకలదిన్నేపల్లి గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు శనివారం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్‌బాబు గ్రామస్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే ఎవరికైనా జ్వరాలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని సూచించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడంతో అంటు రోగాలను నివారించవచ్చని తెలిపారు. ఇక పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా ముందస్తుగా దోమలు, ఈగల నివారణ కోసం బ్లీచింగ్ పౌడర్, హైపోక్లోరైడ్ ద్రావణాన్ని మురుగునీటి కాలువలు, రోడ్లు, ఇంటి పెరట్లలో పిచికారీ చేయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పరంధామ, పంచాయతీ కార్యదర్శి గణపతి పాల్గొన్నారు.

వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని ఆరు పంచాయతీలలో ఖాళీ అయిన వాలంటీర్ల పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. గంగవరం పంచాయతీలోని దండపల్లి-2, తాళ్లపల్లి-2, గుంటిగల్లు-1, మేలుమై-1, జీడిమాకులపల్లి-1 ఖాళీగా ఉన్నాయన్నారు. ఈనెల 25వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని.. వివరాలకు సచివాలయంలో సంప్రదించాలని కోరారు.

స్పందన అర్జీలకు తక్షణ పరిష్కారం

ప్రజాశక్తి -పెద్దపంజాణి: ప్రజా సమస్యలు పరిష్కారం కోసం గ్రామ సచివాలయం పరిదిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. శనివారం లింగాపురం గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్పందన రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సచివాలయంలో రోజూ సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు ప్రజా ప్రయోజనార్థం స్పందన కార్యక్రమం జరపాలని.. ఇందుకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసేలా సమాచార కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జీవిత, రెవెన్యూ అధికారి మనోహర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కత్తెరపల్లి విద్యార్థి

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండల పరిధిలోని కత్తెరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి మారుతీనందన్ ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం, జిల్లా డీసీఈబీ కార్యదర్శి హేమారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా డీసీఈబీ ఛైర్మన్ మాట్లాడుతూ 23న విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు హాజరవుతారని పేర్కొన్నారు. అనంతరం తర్ఫీదు ఇస్తున్న పీఈటీ మురళీరాజును అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కార్వేటినగరం: రోడ్డు భద్రత నియమాలను వాహన చోదకులు తప్పక పాటించాలని ఎస్.ఐ దస్తగిరి అన్నారు. 34వ జాతీయ రహదారి వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక గాండ్లమిట్ట కూడలిలో ఆటో, టాక్సీ డ్రైవర్లకు అవగాన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని ఆదేశించారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం డ్రైవర్లకు రోడ్డు భద్రతకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రోడ్డు రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యంలో కొనసాగిన వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: బంగారుపాళ్యంలో వాలీబాల్ పోటీలు రెండో రోజు శనివారం జరిగాయి. మొదట చెన్నై యూనివర్సిటీ, కర్ణాటక సిటీ సంబంధించిన వాలీబాల్ క్రీడాకారులు తలబడ్డారు. కార్యక్రమంలో జాతీయ వాలీబాల్ కళాకారులు తులసిరెడ్డిర, జడ్పీ మాజీ ఛైర్మన్ కుమార్‌రాజా, మాజీ క్రీడాకారులు బాబునాయుడు, ప్రతాప్సేన్, మురారి, మురుగేష్, సుదర్శనం నాయుడు, దిలీప్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి-యాదమరి: క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలను అర్హులకు అందించాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ సిబ్బందికి సూచించారు. శనివారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 180 కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీహెచ్‌వో మాట్లాడుతూ క్రమం తప్పకుండా చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని.. ప్రాణాంతక జబ్బుల నుండి వారిని కాపాడుకోవచ్చన్నారు. గర్భిణులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయించుకోవాలని సూచించారు. కాన్పు సమయంలో తల్లికి గాని బిడ్డకు గాని ఏదైనా సమస్య తలెత్తితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనుభవజ్ఞులైన వైద్యులు ఉంటారని.. వారు మిమ్మల్ని సురక్షితంగా కాపాడతారని వివరించారు. మహిళ గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవానంతరం ఐదు సంవత్సరాల వరకు చిన్నారులకు వేయాల్సిన టీకాలు గూర్చి వారికి అవగాహన కల్పించాలన్నారు. మాతా శిశు మరణాలు జరగకుండా నివారించేందుకే ఈ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడ్డ వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: అగ్ని ప్రమాదంలో గాయపడి తిరుపతి రుయాలో చికిత్స పొందుతున్న తిప్పక్క (58) అనే వృద్ధురాలు మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని కోగిలేరు పంచాయతీ పొట్టగానిపల్లెకు చెందిన లేట్ వెంకటేష్ భార్య తిప్పక్క కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడేది. ఈ వ్యాధిని నయం చేసుకోవడానికి రోజూ మందులు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో ఈనెల 16వ తేదీ వేకువజామున ఆమెకు కడుపులో మంట రావడంతో తిప్పక్క టీ పెట్టడానికి ఇంట్లో గ్యాస్ స్టవ్ వెలిగించింది. ప్రమాదవశాత్తు ఆమె చీరకు మంటలు వ్యాపించడంతో కేకలు వేసింది. పక్క గదిలోనే నిద్రిస్తున్న ఆమె కుమారుడు హరికష్ణ వెంటనే లేచి దుప్పటిని తిప్పక్క శరీరంపై కప్పి మంటలను ఆర్పాడు. అయితే అప్పటికే ఆమె శరీర భాగాలు అక్కడక్కడ కాలడంతో వెంటనే 108 సహాయంతో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు అదేరోజు సాయంత్రం తిరుపతి రుయా ఆసుపత్రికి మెరుగైన చికిత్స కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం తిప్పక్క మృతి చెందినట్లు తెలిపారు. మతురాలి కుమారుడు హరికష్ణ ఫిర్యాదు మేరకు పెద్దపంజాణి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తప్పుడు కేసులు పెడితే న్యాయ పోరాటం చేస్తాం

ప్రజాశక్తి -రామకుప్పం: మండల పరిధిలోని 89 పెద్దూరు పంచాయతీ ననియాల గ్రామంలో పాఠశాల ఛైర్మన్ ప్రమీల, గజేంద్రలపై తప్పుడు కేసులు పెడితే న్యాయ పోరాటం చేస్తామని టిడిపి నేతలు తెలిపారు. శనివారం టీడీపీ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించి మాట్లాడారు. స్కూల్ కమిటీ ప్రతిపాదన మేరకు ఛైర్మన్‌గా ప్రమీల, గజేంద్ర లపై వైసీపీ వారు పనులకు ఆటంకం కల్పించి నానా దుర్భాషలాడి దౌర్జన్యం చేశారన్నారు. సక్రమమైన పద్ధతిలో స్కూలుకు మంచి చేయాలని పనులు చేపడుతుంటే తమపైనే ఎస్సీ, ఎస్టీ అక్రమ కేసులు నమోదు చేశారని, గత సంవత్సరంలో కూడా తమపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారన్నారు. వైసిపి పార్టీ నేతలు, పోలీసులు ఒక్కటై కేసు నమోదు చేయడం చాలా బాధాకరమన్నారు. దీంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాడుతామన్నారు. కార్యక్రమంలో లోకేష్, మనోహర్, కామరాజ్ నాయక్, బాబు , రాజేంద్ర, వేలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT:: PALAMANER.
O.S.No.14 OF 2019

Between
M.Pattabi Seetharam. ...**Plaintiff**
And
T.Penchulaiah (Died) and others. ...**Defendants**

NOTICE

To, 5th Defendant.
Smt.Bharathi, W/o.Koteswar Rao & D/o.Late.T.Penchulaiah, residing atD.No.2-26/1, K.V.S. Street, Old Pet, Palamaner Town, Post and Mandal,Chittoor District.

Whereas the above suit filed by the plaintiff against you and other defendantsfor specific performance of agreement of sale dt.07.03.2011 executed by deceased T.Penchulaiah in his favour for Rs.25,00,000/- in respect of the plaint schedule-landed property in Sy.No.342/1 - Dry Ac.1.10 of Gangavaram village is postedto 27.01.2023 for your notice. If you have any abjections, you can file the same inperson or through your counsel on 27.01.2023 at 10.30 AM in the above casebefore this Hon'ble court, failing which the matter will be decided in your absence.

P. PARAMASIVAPPA
Advocate for Plaintiff